ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 25.05.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మహిళా వారోత్సవాలలో భాగంగా ఈరోజు 8 వేల గ్రామ మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు.
2. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించేందుకు రైతు భరోసా యాత్ర ను బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఈరోజు వికారాబాద్ జిల్లాలో ప్రారంభించారు.
4. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

-------------------------------------

**మహిళా వారోత్సవాలు**

‘ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ’లో భాగంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలలో భాగంగా ఈరోజు 8 వేల గ్రామ మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. ఈ వారోత్సవాల సందర్భంగా ఈనెల 31వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. రేపు మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహించే 553 ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవం , 27న సోలార్ ప్లాంట్ల ప్రారంభం , ప్రత్యేక

సాధారణ సమావేశాలు , 29న ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ , రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల ప్రారంభోత్సవాలు ఉంటాయని మంత్రి తెలిపారు. 30న 'అమ్మకు అక్షరమాల ' కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యత సాధించిన మహిళలను జిల్లా , మండల స్థాయిలో సన్మానించనున్నామని, 31న ముగింపు కార్యక్రమం ఉంటుందని మంత్రి వెల్లడించారు.

**పిటిసి, హైదరాబాద్**

-------------------------------

**రైతు భరోసా యాత్ర....**

రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వారికి భరోసా కల్పించేందుకు ఈరోజు నుంచి 3 రోజుల పాటు బీజేపీ రైతు భరోసా యాత్ర నిర్వహిస్తోంది. రాష్ట్ర బిజెపి విభాగం తలపెట్టిన , రైతు గోస బీజేపీ భరోసా బస్సు యాత్ర ను ఈరోజు వికారాబాద్ జిల్లా కులకచర్ల మార్కెట్ యార్డ్ నుంచి ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు , బిజెపి నాయకులతో కలసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చివరి ధాన్యం బస్తా వరకు కొనుగోలు చేయాల్సిందేనని రామచంద్రరావు ఈ సందర్భాంగా డిమాండ్ చేశారు. కుల్కచర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రాంచందర్ రావు మాట్లాడుతూ.....

**-సౌండ్ బైట్ ... రాంచంద్రరావు-**

బీజేపీ శాసన సభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.....

**బైట్ మహేశ్వర్ రెడ్డి**

బిజెపి ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు, బిజెపి శాసనసభ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి , ఈటెల రాజేందర్ , ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో

పాల్గొన్నారు. అన్నదాతలను మోసం చేస్తే ఊరుకునేది లేదని.. బీజేపీ ఎల్లప్పుడూ రైతులకు అండగా పోరాడుతుందని బిజెపి నాయకులు స్పష్టం చేశారు.

**-పిటిసి, వికారాబాద్**

--------------------------------

**పొన్నంప్రభాకర్:**

రైతులకు ఇబ్బందులు కలగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అదనంగా పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం అనుమతి ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని , ఎనిమిదిన్నర వేలకు పైగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

**పిటిసి, హైదరాబాద్**

----------------------------

**మంత్రి అడ్లూరి**

రాష్ట్ర ప్రభుత్వం మక్కలు , వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శించారు. జగిత్యాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెట్రోల్ , డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు.

–పిటిసి, జగిత్యాల

------------------------

**ఆసిఫాబాద్- అధికఉష్ణోగ్రత**

**తెలంగాణాలోని వివిధ జిల్లాలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.** ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవుతోంది. జిల్లాలోని దహెగాం మండలం కొంచవెల్లిలో 46.5 ° అత్యధిక ఉష్ణోగ్రత నమోదై రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని 15 మండలాలకు గాను 11 మండలాల్లో రెడ్ అలర్ట్ కొనసాగుతోంది.. ఉపాధి కూలీలకు అవసరమైన వసతులు కల్పించాలంటూ గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. వరి ధాన్యం అమ్మకాల సెంటర్ల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని ప్రతి గింజ కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశాలు జారీ చేశారు. మరో మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అప్రమత్తం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పాడి పశువులను రక్షించుకునేందుకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ రాహుల్ సూచించారు. ఆకాశవాణితో డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ...

**Byte: Dr. Rahul**

జగిత్యాల జిల్లాలో ఎండతీవ్రత అధికంగా నమోదవుతోంది. నిన్న గరిష్టంగా ధర్మపురి మండలం బుద్దేశ్ పల్లె లో 45.3 ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్ర కోరారు. వడ దెబ్బ తగిలినట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయించుకోవాలని కోరారు.

**-పిటిసి, ఆసిఫాబాద్,సిరిసిల్ల జగిత్యాల, నిర్మల్,**

హన్మకొండ -కలెక్టర్

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసే మధ్యవర్తులు , మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారులకు నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలిచ్చారు.

**–పిటిసి, వరంగల్**

సిద్దిపేట –హరీశ్ రావు

సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ నాయకుడు హరీశ్ రావు ఈరోజు సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది రైతులు ఇవాళ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

**-పిటిసి, సిద్దిపేట**

మంచిర్యాల ధర్నా:

వరి ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ , మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని బావురావుపేట , భీమారం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ ... వరి ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు..

**-పిటిసి, మంచిర్యాల**

**నల్గొండ - ఉద్యోగుల బదిలీలు**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.. కలెక్టరేట్ లో గ్రేడ్ వన్, గ్రేడ్ 2 ,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శుల బదిలీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీల ప్రక్రియపై ఉద్యోగులు ఇచ్చిన ఆప్షన్స్ ప్రకారం ఆయా కేటగిరీలకు ప్రాధాన్యత ఇస్తూ బదిలీలు చేపట్టినట్టు వెల్లడించారు.

**-పిటిసి,నల్లగొండ**

కొత్త రేట్లు:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాలిస్టర్ వస్త్రోత్పత్తిదారులకు , కార్మిక సంఘాలకు మధ్య కొత్త కూలి రేట్ల ఒప్పందం కుదిరింది. సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర ఉత్తిదారుల సంఘ భవనంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఈమేరకు ఒప్పందపత్రాలపై పాలిస్టర్ వస్త్రోత్పత్తిదారుల సంఘం, కార్మికసంఘాల నాయకులు సంతకాలు చేశారు. కొత్త కూలి రేట్లు మే 1 నుంచి అమ లు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఒప్పం ద పత్రాలపై సంతకాలు చేశారు.

పిటిసి, రాజన్నసిరిసిల్ల

**పర్యావరణం-సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలకు పర్యావరణ పరిరక్షణ హరిత కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్లాటినం - సస్టైనబుల్ క్యాంపస్ పార్ట్నర్ జాతీయస్థాయి గుర్తింపు లభించినట్టు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

పిటిసి, రాజన్నసిరిసిల్ల

జనగామ-పాఠ్యపుస్తకాలు

ఈ విద్య సంవత్సరం పాఠశాలలు తిరిగి ప్రారంభం రోజే ప్రతీ విద్యార్థి కి ప్రభుత్వం ఇచ్చే పుస్తకాలని అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను

ఆదేశించారు. జిల్లా పాఠశాల విద్యా శాఖ పుస్తకాల  గోదాం లో జిల్లాకు చేరిన లక్షా 93 వేలకు పైగా  పాఠ్య పుస్తకాల పంపిణీని, బచ్చన్నపేట మండలంతో  కలెక్టర్  ప్రారంభించారు.

పిటిసి, జనగామ

గురుకుల జాబితా:

బిసి గురుకుల సొసైటీ ఆధ్వర్యంలోని జూనియర్ , డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఎంపికైన అభ్యర్థుల తొలి విడత జాబితాను విడుదల చేసినట్టు సొసైటీ కార్యదర్శి సైదులు తెలిపారు. ఆయా కళాశాలల్లో సీట్లు పొందిన విద్యా ర్థులు ఈ నెల 29 లోగా రిపోర్టు చేయాలని ఆయన సూచించారు.

-పిటిసి,హైదరాబాద్

**వరంగల్ ఎనుమాముల:**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు  ఈనెల 27వ తేదీ నుంచి వరుసగా ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటిస్తున్నట్టు మార్కెట్ కార్యదర్శి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి తమ పంట ఉత్పత్తులను ఈనెల 27వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు మార్కెట్ కు తీసుకు రావద్దని ఆయన కోరారు.

**పిటిసి, వరంగల్**

సింగరేణి పాలిటెక్నిక్ :

మంచిర్యాల జిల్లా , సీసీసీ నస్పూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ అనీల్ కుమార్ తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ , కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్,  ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ,  మెకానికల్ ఇంజినీరింగ్ ,  మైనింగ్ ఇంజినీరింగ్లో  30 సీట్ల చొప్పున అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు అర్హులని , జూన్ 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

-పిటిసి, మంచిర్యాల

సమ్మె:

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకం    వివోఏల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె నాలుగవ రోజుకు చేరింది. జిల్లాలోని 13 మండలాల్లో    VOA (వివోఏ)లు  నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.

**–పిటిసి, సిరిసిల్ల**